ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

విశాఖపట్నం కేంద్రం

జాతీయ వార్తలు

తేదీ: 08-02-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

ముఖ్యాంశాలు

- ఢిల్లీ అభివృద్ధిని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం శ్రమిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు.

- యువత అన్ని విధాలా అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి వుందని కేంద్ర మంత్రి మనసుఖ్ మాండవీయ అన్నారు.

- ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10వ తేదీన ఫ్రాన్స్, అమెరికాల్లో పర్యటనకు వెళ్లనున్నారు.

- సహజ పరిశోధనతో సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి అశుతోష్ మోహ్ లే అన్నారు.

==============================

కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీల 27 సంవత్సరాల పాలన చూసిన ఢిల్లీ ఓటర్లు ఈసారి భారతీయ జనతా పార్టీకు అవకాశం ఇచ్చారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని ఇచ్చినందుకు ఎక్స్ వేదికగా ఢిల్లీ ప్రజలకు మోడీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి, సుపరిపాలన కోసం నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తల పట్ల గర్వంగా ఉందని, దిల్లీ అభివృద్ధికి, ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి అహర్నిశలు కేంద్ర ప్రభుత్వం శ్రమిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే భారత్ అభివృద్ధిలో దిల్లీ ముఖ్య భూమిక పోషిస్తుందని పేర్కొంటూ..

(వాయిస్.. 43 సెకన్లు)-సెట్

==============================

యువత అన్ని విధాలా అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని యువజన క్రీడా శాఖా మంత్రి మనసుఖ్ మాండవీయ అన్నారు. గుజరాత్ లోని క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే సదస్సును మంత్రి ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యువత సంప్రదాయ, వాణిజ్య పరస్పర సహాయ సహకారాలను పెంపొందించే దిశగా ఈ సదస్సు వుంటుందన్నారు. అంతేకాకుండా యువత తమ నైపుణ్యతను సైతం ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక వేదిక కానుందని వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం యువత కోసం వినియోగిస్తున్న సాంకేతికతను ప్రదర్శిస్తుందని మంత్రి తెలియజేస్తూ..

(వాయిస్... 43 సెకన్లు)-సెట్

==============================

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు బిజేపికి ఘన విజయం అందించారు. గత మూడు పర్యాయాలు కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఓటమి పాలయ్యింది.

బిజేపి మ్యాజిక్ సంఖ్య 36ను దాటి 48 స్థానాల్లో విజయం దిశగా వెళుతోంది. వరుసగా నాలుగోసారి అధికారం లోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తం 22 స్థానాలకు పరిమితమైంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఏరో ఇండియా-2025 ఎగ్జిబిషన్ ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు బెంగళూరులోని యలహంక ఎయిర్‌ఫోర్స్ లో జరగనుంది. బెంగుళూరులో జరిగే ఈ ద్వైవార్షిక ఎయిర్ షో, ఏవియేషన్ ఎగ్జిబిషన్.. ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షో. దీనిని డిఫెన్స్ ఎగ్జిబిషన్ ఆర్గనైజేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్, డిఫెన్స్ మినిస్ట్రీ నిర్వహిస్తుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ సాంకేతికతతో కొత్త భూభాగాలను చార్ట్ చేస్తున్నప్పుడు దాని పూర్వీకుల విజయాలను ప్రభావితం చేసే ల్యాండ్‌మార్క్ ఎడిషన్‌గా ఇది రూపొందించబడింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10వ తేదీన ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రక్షణ రంగం, వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యాలపై దృష్టి సారించిన ప్రధాని, పారిస్‌లో ఫ్రెంచ్ అధ్యక్షులు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి AI యాక్షన్ సమ్మిట్‌కు హాజరవుతారు. అనంతరం మొదటి ప్రపంచ యుద్ధంలో పోరాడిన మజార్గ్యుస్ యుద్ధ శ్మశానవాటికలో అమర భారతీయ సైనికులకు నివాళులర్పిస్తారు. దౌత్యపరమైన సంబంధాలను మరింతగా పెంపొందించడానికి కొత్త భారత కాన్సులేట్‌ను ప్రారంభిస్తారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

కెమికల్ ఎగుమతి దారులు రసాయన రంగానికి విశేష సేవలందిస్తున్నారని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖా సహాయ మంత్రి అనుప్రియా పటేల్ అన్నారు. బేసిక్ కెమికల్స్, కాస్మెటిక్స్, అండ్ డైస్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఈరోజు నిర్వహించిన 48వ ఎగుమతి అవార్డు కార్యక్రమంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, వ్యవసాయం, ఎరువులు, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్‌తో సహా వివిధ రంగాలలో 80వేల రసాయనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రసాయన, పెట్రోకెమికల్ పరిశ్రమలు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ విధాన మద్దతు, ఎగుమతిదారుల అంకితభావంతో భారత్ ను గ్లోబల్ కెమికల్ ల్యాండ్‌స్కేప్‌కు నాయకత్వం వహించేలా చేస్తుందని ఆమె తెలియజేస్తూ..

(వాయిస్..35 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

సహజ పరిశోధన.. సృజనాత్మకతతో కూడినది అయితే సాంకేతిక రంగాలలో  అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర సహాయ ప్రసార సమాచార మంత్రి అశుతోష్ మోహ లే అన్నారు. ప్రసార మంత్రిత్వ శాఖ వేవ్స్-2025 తో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో యువతకు అవకాశాలను పెంచే దిశగా వేవ్స్, XR క్రియేటర్ ఛాలెంజ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న పరిశ్రమలు, అనేక  అవకాశాలు ఈ కార్యక్రమం ద్వారా సాధ్యపడుతుందని మంత్రి తెలియజేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఢిల్లీలోని కలుషిత త్రాగునీరు, పాడైన రహదారులు, పొంగిపొర్లుతున్న మురుగు కాల్వల పరిస్థితిపై విసుగుచెంది వారి ఓటు ఆయుధంతో బిజేపిని గెలిపించారని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘనవిజయం సాధించడం పట్ల ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందన్నారు. రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ, మోదీ విశ్వసనీయత, సుపరిపాలన రాజకీయాలపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. ఢిల్లీకి ఉజ్వలమైన భవిష్యత్తు కోసం మోదీ చూపిన విజన్‌పై ప్రజల నమ్మకాన్ని ఈ చారిత్రాత్మక సందేశం ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

భారత నావికాదళం కోసం 11 కొత్త తరం ఆఫ్‌షోర్ పెట్రోల్ వెసెల్స్, మూడు క్యాడెట్ ట్రైనింగ్ షిప్‌ల కోసం 28 EON-51 సిస్టమ్‌లను రక్షణ మంత్రిత్వ శాఖ ఈరోజు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. EON-51 అనేది ఎలక్ట్రో-ఆప్టికల్ ఫైర్ కంట్రోల్ సిస్టమ్, ఇది ఎలక్ట్రో- ఆప్టికల్, థర్మల్ ఇమేజర్ పరికరాలను ఉపయోగించి లక్ష్యాలను శోధించడం, గుర్తించడం, వర్గీకరించడం చేస్తుందని రక్షణ శాఖ పేర్కొంది. ఈ చర్య మూడు సంవత్సరాల వ్యవధిలో ఉపాధి అవకాశాలను సృష్టించడంలో సహాయపడుతుందని, అలాగే చిన్న, సూక్ష్మ, మధ్య పరిశ్రమలతో సహా వివిధ భారతీయ పరిశ్రమల క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని వెల్లడించింది. రక్షణలో ఆత్మనిర్భరతను సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఇది గణనీయంగా దోహదపడుతుందని ఆ శాఖ వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య రేపు కటక్ వేదికగా రెండో వన్డే జరగనుంది. తొలి మ్యాచ్‌లో గెలిచిన టీమ్‌ఇండియా రెండో వన్డేలోనూ గెలిచి ఒక మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను చేజిక్కించుకోవాలని భావిస్తోంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =